... చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.
జగన్‌ను భార్య భారతి ... జైల్లో కలిశారు.

# త్రిపురనేని సేవలు భావితరాలకు ఆదర్శప్రాయం

## ■ రాళ్లబండికి పురస్కార సభలో మల్లు భట్టివిక్రమార్క



సభలో ప్రసంగిస్తున్న మల్లు భట్టివిక్రమార్క

గుడివాడ, జనవరి 29: సాహితీ సామ్రాజ్యానికి రారాజుగా వీరాజిల్లిన కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి సమాజంలో అసమానతలను రూపుమాపడానికి చేసిన సేవలు భావి తరాలకుఆదర్శప్రాయమని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టివిక్రమార్క అన్నారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరులో మంగళవారం ఏర్పాటు చేసిన త్రిపురనేని ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవ పురస్కార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిరాజు స్మారక పురస్కారాన్ని ప్రభుత్వ సాంస్కృతికశాఖ డైరెక్టర్ డాక్టర్ రాళ్ళబండి కవితాప్రసాద్‌కు భట్టివిక్రమార్క చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారిని చదువుకునేందుకు మేలుకోల్పిన ఘనత త్రిపురనేనికే దక్కుతుందన్నారు. దేశ భక్తిని పెంపొందించే విధంగా 'వీరగంధము తెచ్చినారము, వీరులెవ్వరో తెలుపుడి' అంటూ భరతజాతిని ఆయన మెల్కొలిపిన తీరు ఇప్పటికీ మర్చిపోలేమని శ్లాఘించారు. సభకు అధ్యక్షత వహించిన త్రిపురనేని హనుమాన్ చౌదరి మాట్లాడుతూ నెహ్రూ కుటుంబం తర్వాత కవిరాజు, ఆయన కుమారుడు గోపీచంద్ పేరిట పోస్టల్ స్టాంప్‌లు విడుదల చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. మాజీ వీసీ ఆవుల మంజులత మాట్లాడుతూ కవిగా, సంఘ సంస్కర్తగా అట్టడుగు వర్గాల్లో చైతన్యం తెచ్చిన ఘనత కవిరాజుదేనన్నారు. గురు జ్యోతిర్మయి మాట్లాడుతూ కవిరాజుకు జన్మనిచ్చిన అంగలూరు నేటికి విద్యాకేంద్రంగా వెలుగొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు, సాయిచంద్, సత్యవాణి, బి.ఎస్.రావు, శేషగిరిరావు, ఎర్నేని జగన్మోహనరావు పాల్గొన్నారు. కవిరాజు స్మారక పురస్కారం తనకు దక్కడం పూర్వజన్మ సుకృతమని అవార్డు గ్రహీత రాళ్ళబండి అన్నారు. ఫౌండేషన్ ప్రతినిధి ఎన్ఆర్ఐ త్రిపురనేని శ్రీనివాస్ ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేయడం కవిరాజును మరోసారి ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్ళే ప్రయత్నం చేయడంముదావహమన్నారు.